అందమైన నాలుగంతస్థుల మేడ- రంగురంగుల బల్బుల కాంతిలో మెరిసి పోతోంది. సమయం రాత్రి పది కావస్తోంది. ఆ మేడలోని ఓ గదిని శృంగారంగా అలంకరిస్తున్నారు ముత్తయిదువలు. డన్‌లప్ డబుల్‌కాట్ మీది ఫోమ్ బెడ్‌ని ఒకరు సరిచేస్తూంటే - మరొకరు మల్లెలు జలుతున్నారు. పన్నీరు ఒకామె జల్లుతుంటే - గదంతా స్ప్రేచేస్తోంది మరొకామె. అరగంట గడిచింతర్వాత ముసిముసిగా నవ్వుకుంటూ అంతా బయటకొచ్చారు.



మరో నిమిషంలో—

సిన్మా హీరోలా వున్న ఓ కుర్రాడు నెమ్మదిగా నడుచుకుంటూ ఆ గదిలో కెళ్ళాడు. ఎన్నో జతల కళ్ళు అతని నడకని తీరుని గమనిస్తున్నాయి.

తర్వాతి నిమిషంలో—

అచ్చం సిన్మా హీరోయిన్లా వున్న ఓ అమ్మాయిని ముత్తయిదువలు ఆ గది దగ్గరకు నడిపించుకొచ్చారు. ఆమె అడుగులు తడబడుతున్నాయి. పెదాలు వణుకుతున్నాయి. కళ్ళల్లో పెళ్ళి కళ-పక్కనే చిన్నగా బెరుకు. ఓ జత కళ్ళు ఆ మెని ఆపాదమస్తకం గమనించి ఓకే అనుకున్నాయి. ఆమెని లోపలికి గెంటి తలుపు గడియ బిగించారు.

"విమలా - రా - అక్కడే నిలబడిపోయావేం?" అంటూ అతను మెల్లగా అడుగులువేస్తూ ఆమెని సమీపించాడు.

"ఏం — సిగ్గా — సిగ్గుపడుతూంటె నీ అందంమరింత పెరుగుతోంది," అంటూనే ఆమెని రెండు చేతుల్తో బంధించాడు. ఆమె గువ్వలా అతని కౌగిట్లో వాదిగిపోయింది.

"అవునూ మన మొదటి పరిచయం, మొదటిముద్దు గుర్తుందా" అని అతనడుగుతూంటే ఆమె సిగ్గుల మొగ్గయింది. పాత సంఘటనలన్నీ అతను చెబుతూంటె ఆమె మధురానుభూతుల్లో తేలిపోతోంది. ఇద్దరి కళ్ళల్లోనూ ఏవో కోరికలు కదులుతున్నాయి. అతని చేతులు ఆమె శరీరంపైన యెక్కడెక్కడో కదులుతున్నాయి. అతనంటున్నాడు :

"మన జీవితం నందనవనం కావాలి. బ్రతుకు పాట కావాలి."

అతని చేతుల్లో సన్నని వణుకు వుంది. మెడమీద చేయి కొంచెం క్రిందికి కదిలింది. పిరుదులమీంచి చేయి ముందుకు జరిగింది. అంతే—

విమల అతణ్ని విసురుగా తోసేసింది. వేసుకున్న అలంకారాలు విసిరికొట్టింది. కళ్ళల్లో ఎరుపు జీరలు చోటు చేసుకున్నాయి.

పరుగుపరుగున అంతా వచ్చేశారు. లైట్లన్నీ ఒక్కసారి వెలిగాయి. మంచం మీది మల్లెలు తెల్లబోయాయి. బాల్డ్ హెడ్ మీద రంగుల టోపీ పెట్టినాయన ముందుకు వచ్చి- "ఏంటమ్మాయ్- ఏం జరిగింది."

మినీ కథా వీథి

"హుం జరిగిందేమిటో మీరు చూస్తున్నారుగా- ఈ పెద్దమనిషి చేతు లెక్కడెక్కడో వేస్తున్నాడు- యిలా అయితే మొత్తం కాల్‌షీట్లు కాన్సిల్ చేసుకోవాల్సి వుంటుంది" అంటూ తారాపథంలో వెలుగుతున్న విమల పాత్రధారిణి రాణిశ్రీ అక్కడ్నుంచి విసవిసా వెళ్ళిపోయింది. వెళ్తోన్న ఆమెని చూస్తూ కసిగా పళ్ళు కొరుక్కున్నాడు విమల భర్తగా నటిస్తున్నాయన. సంగతి విన్న నిర్మాత అక్కడే మూర్ఛపోయాడు. ★

"పేరు ?"

"ప్రకాశమ్ డి."

"క్వాలిఫికేషన్."

"బి. కాం; ఫస్ట్ క్లాసండి."

"టైప్ వచ్చా ?"

"రాదండి."

"సారీ మీకు ఉద్యోగం యివ్వలేము"

* * *

"పేరు ?"

"రామారావు సార్."

"క్వాలిఫికేషన్ ?"

"ఎమ్. ఎస్‌సి. యూనివర్శిటీ ఫస్ట్ సార్."

"టైప్ వచ్చా?"

"హయ్యర్ పాసయ్యానండి."

"షార్ట్‌హేండ్ ?"

"సారీ సర్"

"సారీ ! మిస్టర్ ! ఐ కాంట్ హెల్ప్ యూ ! టైర్డ్ ఫరెనదర్ జాబ్."

* * *

"పేరు."

"కృష్ణమూర్తి సార్."

"క్వాలిఫికేషన్."

"ఎమ్. కాం."

"టైప్ ఏమైనా పాసయ్యారా ?

"హయ్యర్ గ్రేడ్ పాసయ్యాను."

"షార్ట్‌హేండ్?"

"హయ్యర్ పాసయ్యానండి."

"వెరీ గుడ్.... మరి ఎక్స్‌పీరియన్స్ ఏమైనా ఉందా ?"

"లేదండి."

"మాకు ఎక్స్‌పీరియన్స్‌డ్ కాండిడేట్స్ కావాలి. మీరింకోచోట ప్రయత్నించండి."

* * *

"పేరు."

"సుబ్బారావు."

"క్వాలిఫికేషన్."

"ఇంటర్ ఫెయిల్డ్"

"టైప్."

"రాదు."

"షార్ట్‌హేండ్."

"అంటే ఏమిటి ?"

"అనుభవం ఏమైనా వుందా ?"

"దేంట్లో ?"

"ఏయ్ మిస్టర్ ! నీ ప్రవర్తన ఏం బాగాలేదు" ఇంటర్వ్యూ చేసే ఆఫీసర్ కోపంతో మండిపడ్డాడు.